వైద్య వృత్తికి వన్నె తేవాలి

కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ నందకుమార్‌రెడ్డి

విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేస్తున్న నందకుమార్‌రెడ్డి, పువ్వాడ జయశ్రీ

రఘునాథపాలెం, ఏప్రిల్ 26 : సమాజ స్థాపనలో అత్యంత ఉన్నత విలువలు కలిగినది వైద్య వృత్తి అని, వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు వృత్తికి వన్నె తెచ్చేవిధంగా పనిచేయాలని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పీవి నందకుమార్‌రెడ్డి సూచించారు. శనివారం మమత ఆసుపత్రి ఆవరణలో మెడికల్, డెంటల్, నర్సింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించిన 'గ్రాడ్యుయేషన్ డే' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిరంగాల్లో వైద్యరంగం మహోన్నతమైందని, ఎంతో కృషి, పట్టుదలతో మాత్రమే సాధించగలమన్నారు. మమత వైద్యసంస్థల చైర్మన్ పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సమాజానికి ఎంతో విలువైన, అమూల్యమైన వైద్యులను అందించే అదృష్టం కలిగినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం గ్రాడ్యుయేట్స్‌కు డాక్టరేట్లను ప్రదానం చేశారు. గ్రాడ్యుయేట్లకు డాక్టర్ నందకుమార్‌రెడ్డి, మమత విద్యాసంస్థల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్‌కుమార్, సెక్రటరీ పువ్వాడ జయశ్రీ డిగ్రీ పట్టాలను అందజేశారు. మమత వైద్య విద్యాసంస్థల డైరెక్టర్లు పువ్వాడ నరేన్, పువ్వాడ నయన్‌రాజ్, మమత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అనురాధ, మమత దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ వెంకటేశ్వరరావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవైష్ణవి, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి : సీపీ

మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 26 : సెక్టార్ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సెక్టార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న సెక్టార్ ఇన్‌చార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతోపాటు మేము ఉన్నామనే భరోసా ప్రజల్లో కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. సీసీఆర్‌బీ ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ స్వామి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌బీఐటీ కళాశాల వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్, చైర్మన్ కృష్ణ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 26: ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. భవిష్యత్‌తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటున్నదని, ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదన్నారు. ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగి అధ్యాపకులు, అత్యధిక ప్లేస్‌మెంట్స్ కల్పిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. మొదటి సంవత్సరం నుంచే కోడింగ్, ఆప్టిట్యూడ్‌పై శిక్షణ అందిస్తున్నట్లు కరస్పాండెంట్ వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తలసేమియా రహిత సమాజం కోసం పనిచేయాలి

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 26 : తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్‌బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్ పిలుపునిచ్చారు. మే 8వ తేదీన ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం నగరంలోని రితన్య ఆసుపత్రిలోని సంకల్ప తలసేమియా డే కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి చిన్నారులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీ నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పీ రవి చంద్ర, పీ పావని, పీ అనిత పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య జాతర

ముదిగొండ, ఏప్రిల్ 26: మండల కేంద్రంలో కాటమయ్య జాతరను శనివారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుల్లు, కోలాట నృత్యాలు, డీజే హోరులో బోనమెత్తుకుని ఊరేగింపుగా గ్రామ శివారులోని ఆలయం వరకూ తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత కంఠమహేశ్వర స్వామి, సూరమాంబ దేవి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

వరద కాలువ ఏర్పాటు కోసం భూసేకరణ

బోనకల్లు, ఏప్రిల్ 26: వరద కాలువ ఏర్పాటు కోసం భూసేకరణ చేస్తున్నట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ తెలిపారు. శనివారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కాలనీ దగ్గర రైల్వేలైన్ వెంబడి ఉన్న నిమ్మగడ్డ పుల్లారావు రైతు వ్యవసాయ భూమిని పరిశీలించారు. రైల్వేశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రశాంత్ కుమార్, మైథిలి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, సర్వేయర్ పాల్గొన్నారు.

గులాబీ సభకు చీమల దండులా కదలాలి

సత్తుపల్లి టౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న సండ్ర

వైరా టౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మధిర : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం సత్తుపల్లి పట్టణంలో భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రజతోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలంలోని రేజర్ల, కొత్తూరు, సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్, అంబేద్కర్‌నగర్, రాజీవ్‌కాలనీల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్‌నగర్ నుంచి రింగ్‌సెంటర్ మీదుగా ప్రధాన రహదారిపై మోటార్‌సైకిల్ ర్యాలీ కొనసాగింది. సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి గులాబీమయంగా మారింది. అనంతరం సండ్ర మాట్లాడుతూ.. బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ సభకు తరలిరావాలి

వైరాటౌన్, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు నాయకులు భారీ కసరత్తు చేశారు. ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరించిన అనంతరం భారీగా బయల్దేరి వైరా నియోజకవర్గ కేంద్రానికి చేరుకొని అక్కడి నుంచి ఎల్కతుర్తి భారీ బహిరంగ సభకు వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సర్వం సన్నద్ధం చేశారు. ఈ సందర్భంగా వైరా బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

మధిర, ఏప్రిల్ 26: వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పల్లబోతుల వెంకటేశ్వర్లు, రాయల శ్రీనివాసరావు కోరారు. శనివారం మండలంలోని జిలుగుమాడు, బుచ్చిరెడ్డిపాలెం, మాటూరుపేట, ఖమ్మంపాడు, చిలుకూరు గ్రామాల్లో ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు.

గులాబీ జెండాలు ఎగరాలి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 26: ఏదులాపురం మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాల నుంచి గులాబి జెండాలను బీఆర్ఎస్ శ్రేణులు ఎగురవేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం 'నమస్తే'తో మాట్లాడుతూ.. ఖమ్మం రూరల్ మండలంలోని 32 గ్రామాల్లో, ఏదులాపురం మున్సిపాలిటీలోని 32 డివిజన్లలో ఉదయం 9.00 గంటలలోపు పార్టీ దిమ్మెల వద్ద జెండా పండుగ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ తర్వాత, ఎల్కతుర్తి సభకు కేటాయించిన బస్సులు, కార్లు, ఇతర వాహనాలన్నీ ఉదయం 10.30 గంటలకు తిరుమలాయపాలెం చేరుకోవాలన్నారు.

పారదర్శకంగా భూరికార్డుల నిర్వహణ

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

కొణిజర్ల, ఏప్రిల్ 26: భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించేందుకే భూభారతి చట్టం-2025ను తీసుకొచ్చినట్లు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం కొణిజర్ల శ్రీరామ కళ్యాణ మండపంలో భూభారతి చట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా మూడంచెల్లో అప్పీల్ చేసుకునే అధికారం ఉంటుందని, తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వరకు మూడెంచల్లో సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ.. భూభారతి నిర్వహణపై పలు అంశాలను లేవనెత్తారు. కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, ఇన్‌చార్జి తహసీల్దార్ రాము, వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏవో బాలాజీ, ఆర్ ఐలు అశోక్, రమేష్, నాయకులు సూరంపల్లి రామారావు, బొంతు రాంబాబు, కోసూరి శ్రీను, దొండపాటి రమేష్, యర్రా బాబు, రాయల పుల్లయ్య, చింతనిప్పు చలపతి, తాతా సుధాకర్, గోసు మధు పాల్గొన్నారు.

కూసుమంచి (నేలకొండపల్లి), ఏప్రిల్ 26: భూముల భద్రతే భూ భారతి చట్టం లక్ష్యమని భూభారతి నోడల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. నేలకొండపల్లి మండలంలోని ముఠాపురం, శంకరగిరితండా, పైనంపల్లిలో శనివారం భూభారతి గ్రామ సభల్లో మాట్లాడారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. ప్రజల నుంచి సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి రాధ పాల్గొన్నారు.

కారేపల్లి, ఏప్రిల్ 26: భూభారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కలుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసునాయక్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో భూ భారతి చట్టంపై శనివారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఒక్క రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి చట్టమని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో జి.నర్సింహారావు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ సందర్శన

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 26: ఏదులాపుం మున్సిపాలిటీ పరిధిలోగల టీఎన్‌జీవోస్ హౌసింగ్ కాలనీలోని సొసైటీ కార్యాలయాన్ని శనివారం టీజీ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావు సందర్శించారు. జిల్లా నాయకులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, గుంటుపల్లి శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, జైపాల్, కరణ్‌సింగ్ పాల్గొన్నారు.

ఉగ్ర చర్యలను దేశ వ్యాప్తంగా తిప్పికొట్టాలి

కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 26: ఉగ్రవాద దాడిలో అశువులు బాసిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సత్తుపల్లి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సండ్ర వెంకటవీరయ్య కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. పట్టణంలోని సుభాష్‌చంద్రబోస్ రింగ్‌సెంటర్ వద్ద మాజీ ఎమ్మెల్యే సండ్ర బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి చేపట్టిన ఈ నిరసనలో ఆయన మాట్లాడుతూ.. పెహల్గాంలో ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడం దారుణమని, ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కార్పొరేట్ హెయిర్ సెలూన్‌లను అడ్డుకోవాలి

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 26 : మార్కెట్లోకి విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్‌లను అడ్డుకోవాలని ఖమ్మం నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని జయనగర్, మమత రోడ్డుతోపాటు పలు ప్రాంతాల్లో వెలిసిన కార్పొరేట్ సెలూన్‌ల ఎదుట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.

సైబర్ నేరగాళ్ల వలలో విశ్రాంత ఉపాధ్యాయురాలు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 26 : సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొన్న విశ్రాంత ఉపాధ్యాయురాలు పెద్దఎత్తున ఆర్థికంగా నష్టపోయిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని వేణుగోపాల్‌నగర్‌లో నివసించే విశ్రాంత ఉపాధ్యాయురాలు సెల్ ఫోన్‌కి పలుమార్లు ఫోన్ చేసి సైబర్ నేరస్తులు బెదిరించారు. బాధితురాలు సిమ్ ద్వారా అసభ్య మెసేజ్‌లు వెళ్తున్నాయని, దీనిపై కేసు నమోదు అవుతుందని, నకిలీపత్రాలు, ఎఫ్ ఐఆర్‌లు చూపించి అరెస్టు చేస్తామంటూ బెదిరించి హడలిపోయేలా చేశారు. వేరే సిమ్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని బెదిరించిన సదరు వ్యక్తులు ఏప్రిల్ 4 నుంచి 16 మధ్య బాధితురాలి నుంచి రూ.25 లక్షలు తమ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. చివరకు మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గత గురువారం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

యువకుడు మృతి

రఘునాథపాలెం, ఏప్రిల్ 26 : ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ఓ యువకుడు ఉరేసుకొని బలవణ్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం ఖమ్మంఅర్బన్ పరిధి మధురానగర్‌లో చోటుచేసుకుంది. ఖానాపురం హవేలీ సీఐ భానుప్రకాశ్ తెలిపిన ప్రకారం.. మధురానగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్న అన్నవరపు తరుణ్(24) ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో కలెక్షన్ ఏజెంటుగా పని చేస్తున్నాడు. శుక్రవారం తన తల్లితో కలిసి వరంగల్ క్రాస్‌రోడ్డులో ఉంటున్న అక్క వద్దకు వెళ్లాడు. శనివారం ఉదయం తిరిగి మధురానగర్ వచ్చిన తరుణ్ కుటుంబంలో ఆర్థికంగా జరుగుతున్న ఘర్షణలకు మనస్థాపం చెందిన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వేంసూరు, ఏప్రిల్ 26: వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శనివారం సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను సన్మానించడంతో పాటు, ఆనాటి పాఠశాలను, నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. కుటుంబాలతో కలిసి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు. డీఎస్‌పీ నాయుడు మల్లయ్య, యాకోబు, రోజా, శాంతకుమారి, రమాదేవి, సత్యవాణి పాల్గొన్నారు.

పహల్గాం ఉగ్రదాడికి స్విమ్మర్స్ నిరసన

జాతీయ పతాకాలను ప్రదర్శిస్తున్న స్విమ్మర్స్

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 26 :కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని లెఫ్ట్ కెనాల్ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం మున్నేరు వద్ద స్విమ్మర్స్ అంతా జాతీయ పతాకాలను ఎగురవేస్తూ ఉగ్రదాడుల్లో చనిపోయిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ.. సమైక్య భారత్‌లో ఈ తరహా దుశ్చర్యలకు పాల్పడుతున్న ముష్కరులను, వారిని ప్రోత్సహిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో శాగంటి వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు, గోపాలపురం వెంకటాచారి, వెగినాటి లక్ష్మయ్య, మండెపూడి సత్యనారాయణ, మంకెన శ్రీనివాసరావు, కొమ్ము విజయ్‌చందర్, బారి శ్రీనివాసరావు, చిన్నారులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఖమ్మం కమాన్‌బజార్, ఏప్రిల్ 26 : విద్యార్థుల సమస్యల పరిష్కారానికే కాకుండా, విద్యార్థుల్లో చైతన్యం తెచ్చే సంఘంగా భారత విద్యార్థి సంఘం(ఎస్ఎఫ్ఐ) ఉండాలని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. శనివారం ఖమ్మంలోని భక్త రామదాస్ కళాక్షేత్రంలో కొనసాగుతున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల్లో నాగేశ్వర్ రెండోరోజు ప్రారంభోపన్యాసం చేశారు. విద్యాపరమైన అసమానతలే ఆదాయపరమైన అసమానతలకు దారి తీస్తాయని, ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని సూచించారు.

బాల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

బోనకల్లు, ఏప్రిల్ 26: బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో బోనకల్లు క్రీడాకారులు పలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్నారు. అదేస్ఫూర్తితో 20 సంవత్సరాల నుంచి వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో ఈ నెల 31 నుంచి మే 31 వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కోచ్ అమరేషు లింగయ్య తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి సీనియర్ క్రీడాకారులు బీ.ఉపేంద్ర, గోపి, సీ.హెచ్.శశిధర్, సీ.హెచ్.జగదీష్‌లు తోడ్పాటు నందించనున్నారు. వివరాలకు 9989840622 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఖమ్మంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

ఖమ్మం కమాన్‌బజార్, ఏప్రిల్ 26 : ఖమ్మంజిల్లా కేంద్రంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మంలో యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. జిల్లాలో ఫీజుల దందా చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు లక్ష్మణ్, అన్వర్, లోకేష్, శివ, గోపి, రాకేష్ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నాయుడు కృష్ణకుమారి**, తండ్రి : **బంధం భిక్షం**, భర్త : **నాయుడు వెంకటేశ్వరరావు**, **వయస్సు : 33** సం||లు, **నివాసం :** 3-24/O/యస్, అన్నపురెడ్డిపల్లి గ్రామము, అన్నపురెడ్డిపల్లి మండలం, భద్రాద్రి కొత్తగడెం జిల్లా గారికి (Mobile No: 8247361635) ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రార్ మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, పెనుబల్లి మండల పరిషత్, పెనుబల్లి మండలం, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రార్ వారి ఇరాకా, టేకులపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాబాలా గంగదేవుపాడు గ్రామము, గంగదేవుపాడు గ్రామ పంచాయితీ పరిధిలో వున్న 135 చ||గ||ములు నివేశన స్థలము అందు నిర్మించి వున్న ఇ.నెం. 1-34 Assessment No. 491 నెంబరు ప్లింత్ ఏరియా 150 చ||అ||లు, ఆర్.సి.సి. బిల్డింగ్, మంచినీటి పంపు, కరెంటు సర్వీస్ యుక్తముగా వున్న **దాక్యుమెంట్ నెం : 587/2025** గల ఆస్తి హద్దులు : **తూర్పు :** ఈడ వెంకటేశ్వరరావు గారి ఇల్లు - ఆస్తి కొలత 30.2 అడుగులు, **దక్షిణం :** పడ్డిపల్లి వెంకటేశ్వరరావు గారి ఇల్లు - ఆస్తి కొలత 40 అడుగులు, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు - ఆస్తి కొలత 40 అడుగులు, **ఉత్తరం :** బోలు సామేలు గారి ఇల్లు - ఆస్తి కొలత 40 అడుగులు.

ఇట్లు : **గండ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బోడా సుజాత**, భర్త : **బోడా చెన్నారావు**, **వృత్తి :** గృహిణి, **వయస్సు : 37** సం||లు, **నివాసం :** ఇ.నెం. 1-10-28/228/26/బి, రోడ్డు నెం. 5, నాగార్జున నగర్ కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్ గారికి (Mobile No: 9912010098) ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, పెనుబల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రార్ వారి ఇలాకా మండాలపాడు గ్రామ పంచాయితీ, మండాలపాడు గ్రామ రెవిన్యూ రికార్డు ఉన్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 148 to 150/157 to 161/9, మింజామల 268.53 చ||గ||లు, **డాక్యుమెంట్ నెం : 1783/2020** గల ఆస్తి హద్దులు : **తూర్పు :** యలమంచి రామాచంద్రయ్య గారి పెట్రోల్ బంక్, (ఆస్తి కొలత 38 అడుగులు), **దక్షిణం :** భూక్యా అనురాధ గారి స్థలము (ఆస్తి కొలత 63.10 అడుగులు), **పడమర :** 16 అడుగుల వెడల్పు గల రోడ్డు (ఆస్తి కొలత 38 అడుగులు, **ఉత్తరం :** అమ్మిన వారి మిగులు స్థలము (ఆస్తి కొలత 64.1 అడుగులు).

ఇట్లు : **గండ్ర ద